# బ్లాక్ డైమండ్స్

## వసుంధర

"అనుకోని ఇబ్బంది వచ్చి పడింది. సీతారామయ్యకిలాంటి బుద్ధిపుడుతుందని నేననుకోలేదు-" అన్నాడు నాన్న నిట్టూర్చుతూ.

"ఆయన వయసెంతన్నారూ-నలభై రెండా?" అన్నది అమ్మ.

ఈ సంభాషణ పక్కగదిలోంచి వింటున్నాను నేను.

నాన్నది చిన్న కిరాణా వ్యాపారం. మూడేళ్ళక్రితం మా యింట్లో పెద్దదొంగతనం జరిగింది. అప్పుడు బాగా నష్టపోయాం. ఆపైన కిరాణా దుకాణాలకు పోటీ ఎక్కువయింది. తనకు తగిలిన దెబ్బనుంచి నాన్న కోలుకోలేకపోయాడు. ఆయనకు ముగ్గురాడపిల్లలు. ఇద్దరికి వైభవంగా వివాహాలు చేశాడు. నేను ఆఖరిదాన్ని.

నాన్న సీతారామయ్యకు బాకీ ఉన్నాడు. వడ్డీతోకలిపి అదిప్పుడు ఎనభై వేలై కూర్చుంది. ఆ డబ్బు తక్షణం— మొత్తం కట్టేయాలంటున్నాడు సీతారామయ్య. అలాగనడంలో ఆయనకు దురుద్దేశముంది.

రెండేళ్ళక్రితం సీతారామయ్యకు కళత్రనష్టం జరిగింది. ఆయన రెండో పెళ్ళి చేసుకునే ఉద్దేశంలో ఉన్నాడు. నన్ను తనకిచ్చిచేస్తే మొత్తంబాకీ కొట్టేయడమే కాకుండా-వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు అప్పుకూడా ఇస్తానంటున్నాడాయన.

నాకోసం ఆయనింత చేయాలనుకోవడంలో ఆశ్చర్యంలేదు. నేను చాలాఅందగత్తెనని పేరు. అద్దం ముందు నిలబడినప్పుడు నా అందం నాకే ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఒక్క సినిమాలో నటించినందుకు తెలుగు హీరోయిన్‌కి రెండు మూడు లక్షలిస్తారుట.జీవితాంతం తనతో కాపురం చేస్తానంటే సీతారామయ్య నా కోసం ఓ లక్షరూపాయలు వదులుకోవడంలో ఆశ్చర్యంలేదు.

అయితే సీతారామయ్యకు-నాకుఈడు కాదగ్గ కొడుకున్నాడు. నా ఈడుదే అయిన కూతురున్నది.

సీతారామయ్య తననిలా అడిగాడే అని నాన్న బాధపడుతున్నాడు. సీతారామయ్య వయసు అడుగుతున్నది అమ్మ.

అప్పుడు నాకు జగదీష్ గుర్తుకు వచ్చాడు.

ఒకరోజు సిటీబస్సులోంచి దిగేటప్పుడు కాలుజారి పడబోతూంటే నడుం పట్టుకుని నన్నాపాడతడు.

ఇద్దరం అక్కడే బస్సు దిగాం.

"థాంక్స్"- అన్నాను నేను

"నేనే థాంక్స్ చెప్పాలి"— అన్నాడతను.

అలా ప్రారంభమయింది మా పరిచయం.

జగదీష్ నన్ను ప్రేమిస్తున్నాడు. నేనూ అతన్ని ప్రేమిస్తున్నాను. అతను పెళ్ళి చేసుకుందామన్నాడు. నా బియ్యే అయ్యేవరకూ ఆగమన్నాను. అలాగేనన్నాడు.

సీతారామయ్యా బియ్యే అయ్యేవరకూ ఆగేలా లేడు

నేను రోజూ జగదీష్‌ని కలుసుకుంటూనే ఉంటాను. ఆరోజూ కలుసుకున్నాను.

విషయంవిని జగదీష్ తీవ్రాలోచనలో పడి-"అబ్బాయిలందరూ కట్నంగురించి ఆలోచిస్తున్న రోజుల్లో నీకు కన్యాశుల్కం సమస్య వచ్చింది" అన్నాడు.

"నాన్నకీ పెళ్లి ఇష్టంలేదు. ఆయన బహుశా ఇల్లమ్మేస్తారు. మా యిల్లిప్పుడు మూడు లక్షలైనా ఖరీదుచేస్తుంది కానీ ఆయన అవసరం గమనించి అంతా చవగ్గా లాగేయాలని చూస్తున్నారు బేరం లక్షాయాభై వేలకు పొడటం లేదు. దీంతో నాన్న నిరాశ్రయులైపోతారు నాగురించి ఇలా జరగడం నా కిష్టంలేదు. నాన్న కోసం సీతారామయ్యను వివాహం చేసుకోవాలనే అనుకుంటున్నాను" అన్నాను.

"వద్దు" అన్నాడు జగదీష్. "పొరపాటునకూడా నీ బుర్రలోకి అటువంటి ఆలోచన రానీయవద్దు."

"మరేం చేయను?"

"నీ కో స ం ఏమైనా చేస్తాను!" అన్నాడు జగదీష్.

"అంటే...?" అన్నాను.

"ఒక్కరోజు గడువియ్యి నాకు..." అని వెళ్లిపోయాడు జగదీష్ ఈ ఒక్కరోజులో అతనేం చేస్తాడో - ఏం చేయాలనుకుంటున్నాడో నాకు తెలియదు. కానీ ఒక్కరోజు చిన్నగడువే!

మర్నాడు జగదీష్ నా చేతికో చిన్న ప్లాస్టిక్ డబ్బా ఇచ్చి, "ఇందులో ఏమున్నాయో చూడు" అన్నాడు.

డబ్బా మూత తెరిచాను. నా కళ్ళు జిగేల్‌మన్నాయి. మిలమిల మెరిసిపోతున్న రెండు నీలంరంగు రాళ్లున్నాయి.

"అవి రాళ్లుకాదు. వజ్రాలు. ఒక్కోటి అధమపక్షం ఐదులక్షలు చేస్తుంది. ఇవి మీ నాన్నకియ్యి సీతారామయ్యకి రెండూ ఇచ్చి ఋణ విముక్తుణ్ణి చేయమను .." అన్నాడు జగదీష్.

నేను నమ్మలేకపోయాను.

ఇదెలా సాధ్యం? పదిలక్షలు విలువ చేసే వజ్రాలను జగదీష్ ఎక్కణ్నించి సంపాదించాడు? అతడు భాగ్యవంతుడా ...లేక...


నేను జగదీష్‌ని వివరాలడిగాను.

"సమయం వచ్చినపుడు అన్నీ చెబుతాను. ప్రస్తుతానికి నన్నేమీ అడక్కు. వీటిని బయటకు తీయడం చాలా ప్రమాదం. అయినప్పటికీ నీకోసం బయటకు తీశాను. వీటికోసం చాలామంది ప్రయత్నిస్తున్నారు. ఇలాంటివి నాదగ్గర చాలా ఉన్నాయి..." అని ఆగాడు జగదీష్.

నేను జగదీష్‌వంక ఆశ్చర్యంగా చూశాను అతడు నిజంగా నన్ను ప్రేమిస్తున్నాడనడానికి నా చేతిలోని వజ్రాలు సాక్ష్యం.

"ఇప్పుడే నిన్ను మా నాన్నవద్దకు తీసుకునివెళ్ళి పరిచయం చేస్తాను..." అన్నాను ఆవేశంగా.

"వద్దు. నేనీ వజ్రాలు నీకిచ్చానన్న విషయం నువ్వు నీలోనే రహస్యంగా ఉంచుకోవాలి. ఈ రహస్యం ఎవరికైనా చెప్పావో కొంప మునిగిపోతుంది" అన్నాడు జగదీష్.



"ఏం జరుగుతుంది?"

"నాకు ప్రమాదం "

అది సహజమే మరి! ఇంత ఖరీదైన వజ్రాలున్న వ్యక్తిని ఎవరూ వదిలిపెట్టరు అయితే జగదీష్ కనులు చూస్తే అతడు నాకు అంతా నిజం చెప్పడంలేదని అనుమానం కలిగింది.

నేనా వజ్రాలు తీసుకుని నాన్నవద్దకు వెళ్ళాను. వాటిని చూస్తేనే ఆయన కళ్ల మెరిశాయి.

"ఎక్కడి వమ్మా నీకివి?" అన్నారాయన.

"చెబితే ఎవరూ నమ్మరు. పార్కులో దొరికాయి. ఓ నగల దుకాణానికి తీసుకెళ్ళాను. అక్కడ ఓ కుర్రడున్నాడు వాడిని చూసి-" ఒకదాని విలువ ఇయిదు లక్షలకు తగ్గదు- కానీ మాయజమాని- యాభై వేలకు మించి ఇవ్వడు-" అని చెప్పాడు. మీరు వీటివిలువ గురించి పట్టించుకోకుండా సీతారామయ్యకిచ్చేసి బాకీ చెల్లగొట్టించుకురండి. అయాచితంగా వచ్చిన వాటిపై అత్యాశ పనికిరాదు-" అన్నాను.

"నువ్వు చెప్పింది నిజమేనమ్మా-' అన్నారునాన్న. వ్యాపారంలో దెబ్బతిన్నప్పట్నుంచీ ఆయన పూర్వపు మనిషి కారు. ఓఅప్పుడు దేనికీ ఎవరినీ సంప్ర

దించని నాన్న ఇప్పుడుచాలా తరచుగా నాసలహా అడగడమేకాక పాటిస్తున్నారు కూడా!

○ ○ ○

ఆ రోజు గురువారం.

గురువారం అనగానే నా గుండెల్లో దడ ప్రారంభమవుతుంది. ప్రతి గురువారం మధ్యాహ్నం నేను విధిగా కాలేజీ మానేయాలి.

జగదీష్ వివాహం విషయంలో నేను వాయిదా అడిగాను. అందుకు కారణం నిజంగా బియ్యే పూర్తి చేయడంకాదు. కానీ నా బియ్యేకూ- పెళ్ళికీ సంబంధ మున్నది.

నాబియ్యే పూర్తి అయ్యేసమయానికి మదన్ విదేశాలు వెళ్ళిపోతాడు. అతడు విదేశాలు వెళ్ళిపోతే నా పెళ్ళికి ఇబ్బంది ఉండదు.

నాకు మదన్ గురించి తెలియదు. తెలిసుంటే జాగ్రత్తపడి ఉండేదాన్ని. అతడా ఊళ్ళో పెద్ద బిజినెస్ మాగ్నెట్ గారాబుబిడ్డ. ఎప్పుడూ ఇంపోర్టెడ్ కార్లో తిరుగుతుంటాడు. ఒకరోజు ఒంటరిగా ఉండగా అతడు నాచేయి పట్టుకుని- "నీరేటెంత— పదివేలైనా ఫరవాలేదు- ఇచ్చేస్తాను-" అన్నాడు.

సాచి లెంపకాయ కొట్టాను.

కళ్ళు తిరిగిపోయాయి మనిషికి.

ఆ తర్వాత రెండు రోజులకి ఒక రోజు నేను మదన్ గదిలో వున్నాను. ఆ గదిలో నేను, మదన్ మాత్రమే ఉన్నాం.

"చూశావా- నిన్ను నాగదికి రప్పించుకొనడం నా కెంత సులభమో-" అన్నాడు మదన్ నవ్వుతూ.

నాకు భయంవేసింది. బజార్లో నడుస్తుండగా నాకు ఉన్నట్లుండి కళ్ళు తిరిగినట్లనిపించింది. ఎవరో అమ్మాయి- "అయ్యో-చెల్లాయ్-" అని నన్ను పట్టుకుంది. తరవాతేం జరిగిందో నాకు తెలియదు. మదన్ గదిలో ఉన్నాను.

టైము చూసుకుంటే బజార్నించి ఇక్కడకు వచ్చి గంటయింది- అని తెలుసుకున్నాను.

"భయ పడకు- నిన్నేమీ చేయను-" అన్నాడు మదన్.

మరినన్ను అతనిక్కడికి ఎందుకు తీసుకొని వచ్చాడు? ఆలోచనలు బుర్రలో పరుగెతుతున్నాయి కానీ నేను నోరు విప్ప లేదు.

"నీవంటి ఆడవాళ్ళ గురించి తెలుసు నాకు. మీరు శీలానికి చాలా ప్రాముఖ్యత నిస్తారు. శీలం కాపాడుకోవడం కోసం ఏమైనా చేస్తారు. అత్యాచారం చేస్తే కొన ఊపిరి ఉన్నదాకా పోరాడుతారు. పోరాటంలో ఓడిపోతే ఆత్మహత్యకు పాల్పడతారు. ఇవన్నీ నాకు ఇష్టం ఉండదు-" అన్నాడు మదన్.

"నన్నిక్కడికి ఎందుకు తెచ్చావ్?" అన్నాను. నా మాటల్లో కోపం లేదు. అసహాయత ఉన్నది.

"వివరంగా చెబుతాను..." అన్నాడు మదన్,

అందాన్ని అనుభవించడం మదన్ హాబీ. అందుకు సహకరించడం అందమైన అమ్మాయిల విధి. తన అనుభవానికి

వలకిట్టడం మదన్ అలవాటు. ప్రతిఫలం ఇవ్వడం తన బాధ్యతగా భావిస్తాడతను.

"నేను చాలా మర్యాదగా నీ కోసం ఎంతివ్వగలనో చెప్పాను. అప్పుడు నీవు కూడా మర్యాదగా— అటువంటివి నా కిష్టం లేదని చెబితే సరిపోయేది. అలా కాకుండా పళ్ళు పొగరులో చెయ్యిచేసు కున్నావు. ఇలాంటిది నాకు రెండోకేసు. నీకు బుద్ధిచెప్పడం కోసమే నేను నిన్ను తెచ్చాను—" అన్నాడు మదన్.

అతనిప్పుడు ఏంచేస్తాడోనని నాకు చాలా భయంగా ఉన్నది. అన్నింటికీ దేవుడి మీదనే భారంవేసి చూస్తున్నాను.

"నేను నీజోలికిరాను, ఇలాకూర్చుని చూస్తుంటాను. నాముందు నీవు నగ్నంగా నృత్యం చేయాలి-" అన్నాడు మదన్.

నాతల తిరిగిపోయింది. అతడి కోరి కకు నాఊహలో రూపకల్పన జరిగింది. దానికే నాకెంతో జుగుప్స కలిగింది. అయితే అతన్ని రెచ్చగొట్టి లాభంలేదు. చెంపదెబ్బకొట్టి ఈగతి తెచ్చుకున్నాను. ఇప్పుడు రెచ్చగొట్టి ఇంకా...

అతన్ని వేడుకున్నాను.

"నువ్వు ఆడదానివి. మగవాడి గుండె కరిగించడానికి ఎన్ని ట్రిక్కులు వేయ గలవో అన్నీవేసిచూడు. నిన్ను మన్నించ డానికి ప్రయత్నిస్తాను-" అన్నాడు మదన్.

నేనతణ్ణి పొగిడాను. నా అహం కారాన్ని తిట్టాను. ఆఖరికి అతడికాళ్ళు పట్టుకుని వేడుకుందుకు కూడా సిద్ధ పడ్డాను.

"లాభంలేదు..." అన్నాడు నడుస్తు

"ఒక్కసారికే- ఈ ఒక్కసారికే అందుకు ప్రతిఫలంగా పదివేలు కూడా ఇస్తాను..." మదన్.

నీకేటెంత అని నన్నడిగిన చెంపదెబ్బ తిన్న మదన్ మళ్ళీ ధైర్యంగా నాముందు అదేమాట అంటున్నాడు. ఈ సారి నేన తణ్ణి చెంప దెబ్బ కొట్టేస్థిలో లేను. వెంటనే కాళ్ళమీద పడిపోయాను.

"లే... నా చేతిలో ఏముందో చూడు..." అన్నాడు మదన్.

లేచి చూసాను. అతడి చేతిలోని వస్తువును చూసి ఉలిక్కిపడ్డాను. అది హంటర్!

"ఆడు..." అన్నాడు మదన్.

ఆడాను అతను కోరిన విధంగా! నావళ్లు సిగ్గుతో చచ్చిపోయింది. మనసు అవమానాగ్నిలో దహించుకుపోయింది. అయినా అతను కోరిన విధంగా ఆడాను.

నా ఆట ముగిసింది.

అతను వాచీ చూసుకుని-" ఈరోజు గురువారం. మళ్ళీ వచ్చే గురువారం ఇదే టైముకి కలుసుకుందాం. వారానికొక్క సారి మాత్రమే ఇలాగ! అదైనా నన్ను నీఅంతట నీవు లాలించే వరకూ..." అన్నాడు మదన్.

"అయితే జీవితమంతా ఇలాగేనా?" అన్నాను- ఈ జీవితంలో అతడి కోరిక తీరేది కాదని సూచిస్తూ.

మదన్ నవ్వాడు- "నువ్వు తెలివైన దానివి. తెలివైన వాళ్ళను ఎక్కువకాలం బాధించను నేను. అందువల్ల నాకూ ప్రమాదమే. సరిగ్గా ఆరునెలల్లో నేను విదేశాలు వెడతాను. అప్పటికి నీ నాట్య




ప్రదర్శన రజతోత్సవం పూర్తిచేసుకుంటుంది. ఆ తర్వాత నువ్వెవరో— నేనెవరో?"

"ఇది చాలా అన్యాయం-" అంటూ ఆక్రోశించాను.

"ఏమైనా నీవు అదృష్టవంతురాలివి. నళినని ఓ అమ్మాయి ఉంది ఆమె ప్రతి శనివారం మధ్యాహ్నం నా దగ్గరకు వచ్చి ఇలాగే నాట్యం చేసి వెడుతుంది. ఆమె నన్ను నా స్నేహితుల మధ్య ఉండగా చెంపదెబ్బ కొట్టింది. అందువల్ల ఆమె నాట్యప్రదర్శన వాళ్ళందరి ముందూ జరుగుతున్నది. నువ్వు నన్ను ఒంటరిగా ఉండగా కొట్టాడినందుకే ఈ నాట్యం ఏకాంతంలో ఏర్పాటు చేయబడింది-"

"పాపం-ఎవరో ఆ నళిని-" అనుకున్నాను. నళిని గురించి వినగానే నాకు కొంత ఉపశాంతి కూడా కలిగింది. నేను కూడా జాలిపడవలసిన స్థితిలో ఉన్నదామె.

"నీ అదృష్టం ఇంకా గొప్పది... నో బ్లాక్ మెయిలింగ్... నో ఫోటోస్... సింప్లీ... డ్యాన్స్... అంతే... అయితే ప్రతిరోజూ గురువారం నీ అంతటనీవే ఇక్కడికి వచ్చి సరిగ్గా టైముకి నేను అడక్కుండానే డ్యాన్సు చేసివెళ్ళిపోవాలి నీ అంతటనీవు ఉత్సాహం చూపలేదో- ఫలితం తీవ్రంగా ఉంటుంది. అంటే... ఫొటోస్... బ్లాక్ మెయిలింగ్...వగైరా ...ఎగైరా..."

అక్కణ్ణించి పరుగెత్తి పారిపోవాలనిపించింది. కానీ నెమ్మదిగా నే వెళ్ళాను.

ఆ తర్వాత నుంచి విధిగా ప్రతిగురువారమూ వెడుతున్నాను. అతనుకోరిన విధంగా ఆడుతున్నాను. విశేషమేమిటంటే అతను దూరాన్నుంచే నన్ను చూసి వినో

దిస్తున్నాడు. కనీసం తాకనైనా తాకడం లేదు.

అప్పుడప్పుడు మాత్రం- "శీలానికి నీవిస్తున్న ప్రాధాన్యత చూస్తుంటే నాకు ముచ్చట వేస్తోంది. నువ్వు నిజంగా అసలు సిసలు శీలవతిని-" అని మెచ్చుకుంటూం డేవాడతను. ఆ పొగడ్తలు నాకు ఆనం దాన్ని కలిగించేవికావు.

అతడి ముందు నేనొక శిలనై పోయాను

ఇప్పటికి నాలుగు వారాలు గడిచాయి. మళ్ళీ గురువారం వచ్చింది.

ం ం ం

"కొత్త చిక్కు వచ్చిపడిందమ్మా." అన్నారు నాన్నగారు.

"ఏమిటి నాన్నా!" అన్నాను.

"సీతారామయ్య అలాంటి డైమండ్స్ ఇంకా కావాలని నా ప్రాణం తీస్తున్నాడు" అన్నారు నాన్న.

"లేవని చెప్పలేక పోయారా?"

"చెప్పాను. కానీ సంపాదించి తీరా లంటున్నాడు..."

"ఎందుకుట?"

నాన్నగారు వివరించారు.

వజ్రాలు చూడగానే ఎక్కడివి అని అడిగాడు సీతారామయ్య. వ్యాపారం బాగున్న రోజుల్లో చవగ్గా కొన్నాననీ- ఇప్పుడు వాటిధర పెరిగిపోయిందనీ- కొన్నధరకే ఇచ్చి అప్పు చెల్లగొట్టుకుంటా ననీ నాన్న అన్నాడు. సీతారామయ్య తీసుకున్నాడు, రెండురోజులు పోయాక సీతారామయ్య నాన్నను పిలిచి- ఈ వజ్రా లెక్కడ దొరుకుతాయో చెప్పమన్నాడు. నాన్న చెప్పలేదు. మరో రోజాగి-" ఇవి నీకెవరిచ్చారో చెప్పు. చెప్పకపోతే నీకు ప్రమాదం. చాలామంది వజ్రాలకోసం నీవెంటబడే ప్రమాదముంది-" అని బెది రించాడు. నాన్నకేమీ చేయాలో తోచడం లేదు.

"మీరేమీ భయపడకండి. వజ్రాల గురించి ఎవరైనా అడిగితే నా పేరు చెప్పండి-" అన్నాను.

"నీ పేరా?" అన్నారు నాన్న భయంగా.

"ధైర్యంగా నాపేరు చెప్పండి నాన్నా-" అన్నాను.


నాకు తెలుసు. నాన్న ఎక్కువ ఆలో చించడు. వ్యాపారంలో దెబ్బతిన్నప్ప


వస్తున్నాడు!

వస్తున్నాడు!

'రాక్షసుడు'

యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్




ట్నించీ ఆయనను నామాట వేదవాక్కు-

ఆరోజు గురువారం

కాలేజీకి వెళ్ళాను- కానీ బెంగంతా మధ్యాహ్నంగురించే!

మదన్ ముందు అలా నృత్యం చేస్తుంటే ఎన్నాళ్ళయినా నాకు అలవాటు కావడంలేదు వాళ్ళంతా తేళ్ళూ, జెర్రులూ పాకినట్లుంటుంది ఆ తేళ్ళూ, జెర్రులూ మదన్ చూపులని నాకు తెలుసు కానీ ఏం చేయగలను?

ఉదయం ఆఖరి క్లాసునడుస్తుండగా క్లాస్‌లోకి ఓ అమ్మాయి అడుగుపెట్టింది ఆమె చాలా అందంగా ఉన్నది చెప్పాలంటే నాకంటే అందంగా ఉన్నది

విశేషమేమంటే ఆమె నాకోసం వచ్చింది

నేను క్లాసులోంచి బయటకు వచ్చాను

ఇద్దరం బయట వరండాలో జనం ఎవరూలేనిచోట ఓ మూలకు వెళ్ళాం

"నేను బ్లూడైమండ్స్ కోసంవచ్చాను", అన్నదామె

"అంటే?" అన్నాను ఆశ్చర్యంగా

"మీరు రెండు బ్లూడైమండ్స్ తెచ్చి మీ నాన్న గారికిచ్చారు ఆయన సీతారామయ్య గారికిచ్చారు అవి నేను చూశాను అలాంటివి నాకింకో రెండు కావాలి"

"నాదగ్గర లేవు-"

"లేదనకూడదు వాటికి మీకు కోరిన వెలఇస్తాను-" అన్నదామె

"అయాంసారీ-" అన్నాను

"నాకిప్పుడు సారీ చెబితే తర్వాత మీకు విచారిస్తారు-" అన్నదామె

"అంటే?"

"నేను కోరితే ఏమైనా తెచ్చిఇస్తాడు నాన్న నేను కోరినదివ్వని వారిని ఏమైనా చేస్తాడు నాన్న-" కటువుగా అన్నదామె

ఆమె ఎవరో నాకు తెలియదు కానీ

ఆమె మాటలు నాకు భయాన్ని కలుగజేశాయి ఆమెను చూస్తుంటే బాగా డబ్బున్న దానిలా ఉంది. డబ్బున్న వాళ్ళు ఏమైనా చేయగలరన్న విషయం అనుభవ పూర్వకంగా నాకు తెలుసు.

"కానీ అవి నావద్దలేవు" అన్నాను

"ఆ విషయం నేనూ ఊహించగలను. అంతట నువ్వు మరికొన్ని సంపాదించినా సరే-లేదా ఎవరిదగ్గర దొరుకుతాయో చెప్పినాసరే"

బాగా ఆలోచించాను జగదీప్ తన పేరు ఎవరికీ చెప్పవద్దని మరీ మరీ చెప్పాడు అందుచేత ముందు అనుకున్న విధంగానే మదన్ పేరు చెప్పాలనుకున్నాను మదన్ పేరు చెప్పవచ్చునన్న ధైర్యంలోనే నేను నాన్నకు ధైర్యం చెప్పాను

మదన్ బాగా ఉన్నవాడు తనమీద ఇటువంటి ఒత్తిడి ఎవరైనా తీసుకునివస్తే సహించడు, తగిన విధంగా బుద్ధి చెబుతాడు

ఈ యువతి నాతో ప్రవర్తించినరీతిగా అతడితో ప్రవర్తిస్తే- ఏదో ఒక రోజున నాకులాగే నృత్యం చేయాల్సింటుంది

"మదన్ తెలుసానీకు" అన్నాను

"ఏ మదన్?" అన్నదామె

వివరించాను ఆమెకు అర్థమయింది

"అతను మీకు ఈ బ్లూడైమండ్స్ ఇచ్చాడా? నేను నమ్మను" అందామె

"ఎందుకు నమ్మరు?"

"అతడు నీకు ఎందుకివ్వాలి"

"మీరెవరికీ చెప్పనని మాటఇస్తే చెబుతాను-" అన్నాను

ఆమె ముఖంలో కుతూహలం కనబడింది చేయి ముందుకు చాపి- "ప్రామిస్." అన్నది నేనూ చేయి చాపాను నా చేతిలో చేయివేసిందామె

నేను ఆలోచిస్తున్నాను ఈమెకు ఆ వజ్రాల మీదనే ఆసక్తి నా వ్యక్తిగత జీవితాన్నంతగా పట్టించుకోదు అందు ఈమె నన్ను కులట అనుకున్నా నాకు నష్టంలేదు ఒక పురుషుడి ముందు అలా నృత్యం చేయగలిగిన నేను- ఒక స్త్రీ మనసులో కులటగా నిలచినా తప్పుకాదు

"చెప్పండి-" అన్నదామె


నేనామె చేతినివదలి-" మదన్ నా వెంట బడ్డాడు సీతారామయ్య మా నాన్న వెంటబడ్డాడు అప్పుడు నేను మదన్‌కు లొంగిపోయాను ప్రతిఫలంగా అతను నాకు ఆ రెండు వజ్రాలూ ఇచ్చాడు" అన్నాను

'ఇన్‌క్రెడిబుల్ లై!" అన్నదామె

"మీరు నమ్మండి- నమ్మకపోండి- అప్పట్నించీ మేమిద్దరం ప్రతి గురువారమూ కలుసుకుంటున్నాము ఈరోజు గురువారం. నేనతడికి రెండు గంటలకు ఫోన్‌చేస్తాను నేను చెప్పినచోటికి అతడు కారు పంపిస్తారు ఇంతకు మించి ఇంకే వివరాలూ మీకు చెప్పలేను చెప్పను" అన్నాను

ఆమె ఆశ్చర్యంగా నావంక చూసి "మిమ్మల్ని చూస్తుంటే మీ మాటలు నమ్మబుద్ధి కావడంలేదు ఎంతో అందంగా ఉన్న మీరు ఈ విధంగా దిగజారిపోయారంటే?" అని అర్థోక్తితో ఆగిపోయింది

"అందం ఆడదానికి వరం అనినేనూ




ఒప్పుకుంటాను. కానీ అందమైన ఆడదానికి పేదరికం ఒక శాపం—" అన్నాను.

"అందే?" అన్నదామె.

"ప్రతి గురువారమూ మధ్యాహ్నం వచ్చేసరికి నేనింకా ఎందుకు బ్రతికి ఉన్నానూ అన్న ఏహ్యాభావం. నాకు నాపైన కలుగుతుంది!" అన్నాను.

ఆమె నా వంక జాలిగా చూసి— "ఇప్పుడు మిమ్మల్ని చూస్తుంటే- మీరు నిజంగా నిజమే చెబుతున్నారు అనిపిస్తోంది—" అన్నది.

o o o

ఆరోజు శనివారం. కాలేజీలో మధ్యాహ్నం క్లాసులు లేవు. నేను ఇంటికి నడిచి వెడుతున్నాను.

"హలో!" అంటూ ఎవరో నన్ను పలకరించారు.

ఎదురుగా ఒక అపరిచిత యువతి. గతంలో ఆమె నెన్నడూ చూసిన గుర్తు లేదు. మనిషి మాత్రం చాలా అందంగానూ ఆకర్షణీయంగానూ ఉన్నది.

నేను ప్రశ్నార్థకంగా ఆమెను చూశాను.

"ఇలా చనువుగా పలకరిస్తున్నానని అన్యథా భావించకు. నామనసిప్పుడు ఉత్సాహంతో పొంగి పోతున్నది. చిన్న ఐస్క్రీం పార్టీ. నాకు కాస్త కంపెనీ కావాలి. నువ్వు వస్తావా? వస్తాను అనడగాను అదా అనిరాను అని చెప్పకూడదు" అన్నదామె.

ఆమె మాటయినా అర్థం కాలేదు. ఆమె నా రెక్క పుచ్చుకుని నాదారి మళ్ళించింది.

మోసపోవడం లేదుగా అని ఒక మూల భయపడుతున్నా ఆమెను ప్రతిఘటించలేక పోయాను.

ఇద్దరం ఐస్క్రీం బార్లోకి వెళ్ళాం. ఆమెనన్ను బాగా బలవంత పెట్టింది.

సుమారు పాతిక రూపాయలు ఖర్చు చేసింది.

బయటకు వచ్చేక— "నా ఉత్సాహం ఎందుకో ఊహించగలవా?" అనడిగింది

తల అడ్డంగా ఊపాను.

"నేను నిన్ను చాలా శ్రద్ధగా గమనిస్తుంటాను ప్రతి గురువారం మధ్యాహ్నం నువ్వేం చేస్తుంటావో నాకు తెలుసు..." అన్నదామె

ఉలిక్కిపడ్డాను. ఈమె బ్లాక్ మెయిలరా? ఈ విషయం చెప్పి నన్ను భయపెడుతోందా? అయితే నన్ను బ్లాక్ మెయిల్ చేసి ఏమిసాధిస్తుందీమె? నావద్ద డబ్బులేదు— ఏ స్మగ్లింగ్ వ్యవహారాలకైనా ఉపయోగించుకుంటే మాత్రం...

"నీ మాటలు నాకర్థం కావడంలేదు" అన్నాను.

"అలా నటించకు. వచ్చే గురువారం నుంచి నీవు మధ్యాహ్నాలు కూడా కాలేజీలో క్లాసులు అటెండ్ కావచ్చు-" అన్నదామె.

అప్రయత్నంగా - "ఎందుకని?" అన్నాను.

"ఈరోజు శనివారం. మధ్యాహ్నమైనా నేను నీతోనే ఉన్నాను అందుకని"

నాకేదో అనుమానం వచ్చి "మీ పేరు?" అన్నాను.

"నళిని—" అన్నదామె.

వెంటనే గుర్తుకు వచ్చింది నాకు ఈ నళినినే నేను నాకంటే దురదృష్టవంతురాలని అనుకున్నది

ఇద్దరం వెంటనే పక్క పార్కు కెళ్ళాం.

నళిని అప్పుడు ఉన్నట్లుండి కాసేపు ఏడ్చింది. ఆమె ఏడుపు చూస్తుంటే నాకూ ఏడుపు వచ్చింది

నళిని కళ్ళు తుడుచుకుని— "మదన్ తోకలిపి వాళ్లు మొత్తం అయిదుగురు. కేరింతలు కొడుతూ, చప్పట్లు కొడుతూ-చూపులతోటీ, మాటలతోటీ మాత్రమే అసభ్యతను వ్యక్తపరుస్తు నన్ను జీవచ్ఛవాన్ని చేశారు నా అసహాయతే ఈరోజు ఉత్సాహానికి దారి తీసింది-" అన్నది.

"ఏం జరిగింది?" అన్నాను.

మదన్ హత్యచేయ బడ్డాడు. ఎవరో వాణ్ణివాడి ప్రవృత్తికి తగినట్లే క్రూరంగా హింసించి చంపారు-" అన్నది నళిని.

"మదన్ హత్య చేయబడ్డాడా?" నా గొంతులో ఆనందంతో బాటు భయం కూడా ధ్వనించింది-" ఎవరతన్ని చంపి ఉంటారు?"

"వాడికో ప్రియురాలుంది. వీడి వెధవ బుద్ధులు ఆమెకు తెలియవు. తెలిస్తే ప్రాణాలు తీస్తుందని భయపడే వాడు. ఆమెకు వీడివ్యవహారం తెలిసే ఉంటుంది. గొప్పింటి వాళ్ళకథలిలాగే ఉంటాయిలే" అన్నది నళిని.

నాదృష్టిలో బ్లూడైమండ్స్ గురించి నన్నడిగిన అమ్మాయిమెదిలింది. ఆమె మదన్ ప్రియురాలా? నాకథ తెలుసుకుని అతన్ని చంపించిందా?

కానీ మరో విషయం నన్నాశ్చర్య పరుస్తున్నది. ఆ బ్లూడైమండ్స్ తానిచ్చిన విషయం ఎవరికీ చెప్పవద్దనీ, అలా చెబితే తనకు ప్రమాదమనీ జగదీష్ అన్నాడు ప్రమాదమంటే మరీ ఇంత భయంకరమైనదా?

## ఓంయ్

ఈ దేశంలో సగంమంది
సగంచచ్చిన శవాల్లా బతుకు
తున్నారు.
మొహం అటుతిప్పి-రాజకీయ
రాబందుతో కలబడు!
పిచ్చెక్కిన ఎద్దులా రాజకీయం
నా పంటని నాశనం చేసింది.
నా రొమ్ములో విశ్వాసంలా
ఫిరంగులు నేలరాలిపోతున్నాయి!!

సింధీ మూలం : అంకూజ్
అనువాదం : పమ్మి.

ఇంతకీ మదన్ బ్లూడైమండ్స్ కారణంగా మరణించాడా లేక అతడి ప్రియురాలు అతణ్ణి హత్య చేయించిందా?

నేను నళినివద్ద సెలవు తీసుకున్నాను ఇద్దరం ఒకే గూటి పక్షులం కావడంవల్ల పరస్పరం ఓదార్చుకొని మంచి స్నేహానికి కూడా పునాదులు వేసుకున్నాం.

o o o

నేనూ, జగదీష్ పార్కులో కూర్చున్నాం.

"నాలుగు రోజులుగా నువ్వూళ్లోలేవు" అన్నాను.

"అవును— నాజీవితం దినదినగండం" అన్నాడు జగదీష్.

"ఎందుకని?"

"అందుకు కారణం ఆ బ్లూడైమండ్స్. నన్ను ఎక్కువగా వివరాలు మాత్రం అడుక్కు-" అన్నాడు జగదీష్.

"నావల్ల ఓ చిన్న పొరపాటు జరిగింది. అందులోని తప్పొప్పులు నువ్వే నాకు చెప్పాలి. కానీ ఈ పొరపాటు తప్పనిసరి అయింది—" అన్నాను.

"చెప్పు-" అన్నాడు జగదీష్ కుతూహలంగా.

"బ్లూడైమండ్స్ విషయంలో ఎవరో ఒకరి పేరు చెప్పడం తప్పనిసరి అయింది. అప్పుడు నేను మదన్ పేరు చెప్పాను-" అన్నాను.

"మదన్- వాడెవడు?" అన్నాడు జగదీష్ ఉలిక్కిపడి.

నన్ను వెంటబడి వేధిస్తున్న ఓ లక్షాధికారి బిడ్డ అని చెప్పాను. కానీ పూర్తి నిజం చెప్పలేదు.

"అయితే- మంచిపనే చేశావు..." అన్నాడు జగదీష్.

"కానీ... ఆ మదన్ ఘోరంగా హత్య చేయబడ్డాడు-" అన్నాను ఏడుపు కంఠంతో. నిజానికి నాకు ఏడుపు రావటంలేదు. కానీ ఒకసున్నితపు హృదయురాలిగా నేను ఏడ్వకపోతే బాగుండదు. జగదీష్‌కి మా ఇద్దరి కథ- మొత్తం తెలియదుగా!

"వ్వాట్!" అన్నాడు జగదీష్.

ఒక్కనిమిషం అతడలా నోరుతెరిచి ఉండిపోయాడు. తరువాత ఉత్సాహంగా ఓ పెద్ద కేక పెట్టి చటుక్కున నన్ను బలంగా కౌగిలించుకున్నాడు. అంతటితో ఆగలేదు. తనులేచి నిలబడి నన్ను గాలిలోకి ఎత్తాడు.

నేను రకరకాల అవస్థలకు గురయ్యాను.

"నా ఉత్సాహానికి కారణం తెలిస్తే నువ్వూ అలాగే ప్రవర్తిస్తావు..." అన్నాడతను. నేనువింటున్నాను.

అనుకోకుండా జగదీష్‌కీ, అతడి స్నేహితుడికీ ఓ బ్రీఫ్‌కేసు దొరికింది. అందులో ఉన్నాయి బ్లూడైమండ్స్. మొత్తం అరవై ఉన్నాయవి. అందులో రెండింటిని జగదీష్ స్నేహితుడు ఓ ధనవంతుడికి అమ్మాడు. రెండు రోజుల తర్వాత ఆధనవంతుడు జగదీష్ స్నేహితుడిని ఇంటికి పిలిచాడు. ఆ తర్వాత ఒకరోజున జగదీష్‌కు ఫోన్‌వచ్చింది- "బ్లూడైమండ్స్ నకిలీవి వాటితో నగల వర్తకుల్నికూడా మోసగించవచ్చు. ఏవోకొన్ని ఆధునిక - పరికరాలున్న వారుతప్ప అవి నకిలీవని తెలుసుకోలేరు. ఈ బ్లూడైమండ్స్ సాయంతో ఒకడు ఇప్పటికి ఆ నగరంలోని పదిమంది పెద్దల్ని మోసగించాడు. వాడి కోసం ఆ పదిమందీ ఒక్కటై అన్వేషిస్తున్నారు. నేనీ వజ్రాలు తీసుకొని వెళ్ళాను గదా- నన్ను నిర్బంధించారు నేను నీ పేరు చెప్పలేదు ఎలాగో నిర్బంధం నుంచి తప్పించుకున్నాను. నా ప్రాణం ప్రమాదంలో ఉంది. నువ్వూ తగిన జాగ్రత్తతో ఉండు-"

అది జగదీష్ స్నేహితుడు చేసిన ఫోను. ఆమర్నాడు అతడి శవం రోడ్డు మీద దొరికింది.

జగదీష్ చురుకయిన వాడు. అతడు జరిగిందానికి భయపడలేదు. బ్లూడైమండ్స్ ఉపయోగించుకోవాలనే అతడు నిర్ణయించుకుని ఊళ్ళన్నీ తిరి/ మారువేషాల్లో చాలావరకు బ్లూడైమండ్స్ ను అమ్మేశాడు బోలెడు డబ్బు సంపాదించాడు

అయితే బ్లూడైమండ్స్ అమ్ముతున్న వ్యక్తి కోసం వేట ప్రారంభమయింది ఆవేట నానాటికి తీవ్రతరమవుతున్నదనీ. తనచుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నదనీ జగదీష్‌కి తెలుసు. ఈ ఉచ్చునుంచి ఎలా బయటపడాలాఅని అతడు చూస్తున్నాడు

సమస్య అనుకోకుండా నా ద్వారా తీరిపోయింది

జరిగిందేమిటంటే ఈ ఊరికి వజ్రాల నిపుణుడు ఒక్కడే వున్నాడు. సీతారామయ్య ఆయన వద్దకు వెడతానని జగదీష్ అనుకోలే కానీ వెళ్ళాడు వెంటనే బ్లూడైమండ్స్‌కై వేట ప్రారంభమయింది.

"పూర్వం వంట చేశాక ముందు పిల్లులచేత తినిపించేవారు. తర్వాత రాజుకు ప్రమాదం లేకుండా- నేను అంతే చేశాను నీ పేరు చెపితే ప్రమాదమన్నావు అదెలాంటి ప్రమాదమో తెలుసుకునేందుకు మదన్ పేరు చెప్పాను పులిలా తిరిగేవాడు. చివరికి పిల్లిలా ఉపయోగపడ్డాడు. ఆపిల్లిని ఉపయోగించుకొని నా రాజును దక్కించుకోగలిగాను-" అన్నాను

"ఇంక మీదట ఏ అడ్వెంచరూ చేయను- నీతో రొమాంటిక్ అడ్వెంచర్స్ తప్ప-" అన్నాడు జగదీష్ నావంక కొంటెగా చూస్తూ